




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 19TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 32 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 19 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 32 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నల్ల బ్యాడ్జీలతో ఐటిసి కార్మికుల నిరసన

భద్రాచలం,ఏప్రిల్18కార్మిక సమస్యలు తక్షణం పరిష్కరించాలని కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఐటీసీ కర్మాగారం అడ్మిన్ బ్లాక్ వద్ద పెద్ద ఎత్తున కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించడం లేదని, 14వ వేతన ఒప్పందం కార్మికులకు ఆమోదయోగ్యంగా రూ.22 వేలకు తగ్గకుండా చేయాలని, కార్మికులందరికీ 100శాతం అన్లిమిటెడ్ మెడికల్ స్కీంను తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అడ్మిన్ బ్లాక్‌లో కార్మికులంతా నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కొత్త క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని, షటిల్ కోర్టు, జిమ్ ఏసీ, బైక్ స్టాండ్, లాంగ్ సిక్ కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాలు తదితర సమస్యలు ఐటీసీ యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మిక జేఏసీ తీసుకునే వ్యతిరేక నిర్ణయాలకు గుర్తింపు సంఘం, యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

- బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి
- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు
- 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు

న్యూఢిల్లీ,ఏప్రిల్18 మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల

➤ మిగతా 2వ పేజిలో..

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం
- చిత్తుశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్18 మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్

➤ మిగతా 2వ పేజిలో..

## పులి బయటకు వస్తే..ఎన్ని మేకలను మింగిందో చెబుతాం

- ఎన్ని ఆవులను తిన్నదో బయటపెడతాం
- కెసిఆర్ జగిత్యాల సభపై పిసిసి చీఫ్ సెటైర్లు



హైదరాబాద్,ఏప్రిల్18 పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్రపోయారా..? అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్‌రెడ్డి ఒక్క బీసీ నాయకుడినైనా తయారు చేశారా..? అని ప్రశ్నించారు.మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తొలి మహిళా ప్రధాని, రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. సోమవారం మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని.. కానీ ఈ బిల్లు ముసుగులో మోదీ ప్రభుత్వం డీ లిమిటేషన్

➤ మిగతా 2వ పేజిలో..

## భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు



**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్18 త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు.ధరణి పోర్టల్‌కు

➤ మిగతా 2వ పేజిలో..

## డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు

- మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర
- అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్



చెన్నై,ఏప్రిల్18 మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా

➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన

జగిత్యాల,ఏప్రిల్18 బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్

➤ మిగతా 2వ పేజిలో..

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

➢ మొదటి పేజీ తరువాయి

బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

## మహిళా బిల్లు అడ్డుకోవడం ముమ్మాటికి భ్రూణహత్యే

- కాంగ్రెస్,ఎస్పీ, తృణమూల్, డిఎంకెలదే ఈ బాధ్యత
- కుటుంబ పార్టీలతో మహిళలకు న్యాయం జరగదు
- అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగేలా సవరణ బిల్లు తెచ్చాం
- రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దుష్ప్రచారం
- ఈ పాపం ఆ పార్టీలను వదిలి పెట్టదు...మహిళా శక్తి చూస్తూ ఊరుకోదు
- జాతిని ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో మోడీ ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ,ఏప్రిల్18 భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమోదింపచేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్నారు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు. నారీశక్తి వందన్ అధినియం బిల్లు వ్యతిరేకులు తగిన మూల్యం చెల్లించుకుంటారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. స్వార్థ రాజకీయాలతో ఆయా రాష్ట్రాల ప్రజలనూ మోసం చేస్తున్నాయి. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టంగా చెప్పాను. అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చాను. బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవి. సీట్లు పెరిగితే కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనమే. రామ్ మనోహర్ లోహియా స్వప్నాలను సమాజ్‌వాదీ పార్టీ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ పార్టీ సంస్కరణలకు ఎప్పుడూ వ్యతిరేకమే. జన్‌ధన్, డిజిటల్ పేమెంట్స్,

జీఎస్టీని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దును కూడా కాంగ్రెస్ వ్యతిరేకించిందని ఈ సందర్భంగా మోడీ ప్రస్తావించారు. ఉగ్రవాదం, నక్సలిజం విషయాల్లోనూ కాంగ్రెస్ వైఖరి మర్చిపోలేం. సంస్కరణ పేరు వింటే చాలు.. కాంగ్రెస్ వెంటనే వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. ఆ పార్టీవన్నీ నెగటివ్ రాజకీయాలు. ఏ సంస్కరణ వచ్చినా కాంగ్రెస్ అడ్డుకుంటుంది.. దుష్ప్రచారం చేస్తుంది. ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. దేశానికి మేలు చేసే ప్రతి నిర్ణయాన్నీ అడ్డుకోవడం కాంగ్రెస్ నైజం. సైనికుల వన్ ర్యాంక్, వన్ పెన్షన్‌ను 40 ఏళ్లపాటు కాంగ్రెస్ అడ్డుకుంది. దేశంలోని మహిళలు, యువతులు కలిసి కాంగ్రెస్‌కు గట్టిగా జవాబిస్తారని మోదీ అన్నారు.

## 20నుంచి 26 వరకు వెల్ఫేర్ వీక్

### కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,ఏప్రిల్18.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'వెల్ఫేర్ వీక్' నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు తీరుపై ఆయన శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈసందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఘోష్ సూచించారు. ప్రజాప్రతినిధు లను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, సిహెచ్. ప్రియాంక, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

➢ మొదటి పేజీ తరువాయి

ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు

➢ మొదటి పేజీ తరువాయి

అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

### ఎయిర్‌పోర్ట్ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్18 తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ క్రమంలో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎయిర్‌పోర్టల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టల నిర్మాణం వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన భూ సేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్ అధారిటీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి తదితరులతో కలిసి వరంగల్ , ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్టలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించిందని తెలిపారు. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అలాగే ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని డిఫెన్స్ (రక్షణ శాఖ) సివిల్ ఏవియేషన్ (పౌర విమానయాన శాఖ) , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాయని ఇందుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై మరింత లోతైన అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై ఒక నివేదిక రూపొందించాలని సూచించారు.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

➢ మొదటి పేజీ తరువాయి

ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

## పులి బయటకు వస్తే..ఎన్ని అ మేకలను మింగిందో చెబుతాం

➢ మొదటి పేజీ తరువాయి


చేయాలనే ప్రయత్నం చేసిందని ఆగ్రహించారు. అక్రమంగా బిల్లును పాస్ చేయాలని కుట్ర చేశారని ఆరోపించారు. ఈ బిల్లు వీగిపోవడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. అహంకారంతో ఉంటామంటే నిన్నటిలా జరుగుతుందని అన్నారు. ఉత్తర భారతదేశానికి ఎక్కువ సీట్లు ఇచ్చే ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని చెప్పుకొచ్చారు. బీజేపీ నియంతృత్వ పోకడకు చెక్ పడిందన్నారు. ఈ బిల్లు వీగిపోవాలనే డీ లిమిటేషన్‌తో ముడిపెట్టారని తెలిపారు. తెలంగాణలో రెడ్డి ముఖ్యమంత్రి బీసీ కుల గణన చేశారని పేర్కొన్నారు. కిషన్‌రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ సవాలు విసిరారు. జై శ్రీరామ్ అనకుండా కిషన్‌రెడ్డి గెలవగలరా..? అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే మిషన్ రెడ్డికి శ్రీరాముడు కావాలని విమర్శించారు. జై శ్రీరామ్ అనకుండా తాను చేసిన అభివృద్ధిపై ప్రచారం చేసి కిషన్‌రెడ్డి గెలవగలరా..? అని నిలదీశారు. జై శ్రీరామ్ అనకుంటే బీజేపీకి మనుగడ లేదని అన్నారు. దేవుడి పేరు చెబితే ఓట్లు రాలే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తేజస్వీ చిన్న పిల్లోడని మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. తేజస్వీ దేవుడి పేరు చెప్పుకొని గెలిచిన వారని విమర్శించారు. ఆయన యాక్సిడెంటెల్‌గా ఎంపీ అయ్యారని ఎద్దేవా చేశారు. కర్ణాటక గురించే తేజస్వికి ఏమాత్రం తెలియదని అన్నారు. తెలంగాణ గురించి తేజస్వికి ఏం తెలుసని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సీట్లను బీసీలకు ఇచ్చామని స్పష్టం చేశారు. మనువాద బీజేపీకి మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అత్యధికంగా మహిళా నాయకులను తయారు చేసింది కాంగ్రెస్ అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు

➢ మొదటి పేజీ తరువాయి

సంబంధించిన సమస్యలను 'భూ-భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. సమ్మర్ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే నాలుగు రకాల ఫిర్యాదులను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ఏ శాఖ ఎవరికీ శాశ్వతం కాదని, శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజమని మంత్రి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో తనపై ప్రతిపక్షం విమర్శలు చేసినప్పుడు ఇతర మంత్రులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రతిపక్షం ట్రాప్‌లో పడకుండా ఓపికగా సమాధానాలు ఇచ్చానని అన్నారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై లిస్ట్ తయారు అవుతోందని, సరైన సమయంలో అన్ని విషయాలు బయటకు వస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎన్టీపీసీ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం -- అర్చకుడు దుర్మరణం





జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 18: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ అర్చకుడు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గౌతమి నగర్‌కు చెందిన తిరునాహరి సంతోష్ కుమార్ (43) దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్నాడు.ఎప్పటిలాగే శనివారం ఉదయం తన మోటార్ సైకిల్‌పై దేవునిపల్లి గ్రామానికి వెళ్లి ఆలయంలో పూజా కార్యక్రమాలు ముగించుకుని తిరిగి గౌతమి నగర్‌కు వస్తుండగా, ఉదయం సుమారు 12:10 గంటల సమయంలో ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ సమీపానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతని పక్కగా వెళున్న టిప్పర్ లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడపడంతో బైక్ కుడి వైపు హ్యాండిల్‌ను ఢీకొట్టింది.దాంతో సంతోష్ కుమార్ బైక్‌పై నుంచి కింద పడగా, వెంటనే లారీ టైరు అతని మీదుగా వెళ్లడంతో నడుము భాగంలో తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుడి బావమరిది తీరికోవేలూరి ప్రశాంత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకునే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. కాగా ఈ ప్రాంతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కాంట్రాక్ట్ కార్మికులు విధులకు వెళ్లి వచ్చే సమయాలలో ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిలక శంకర్ డిమాండ్ చేశారు. కనీసం ఇక్కడ ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా లేబర్ గేట్ ఏరియాలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

# 20న జరిగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలిబిఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఈనెల 20 వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంలో జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం కార్పోరేషన్ లోని 60 డివిజన్ల ముఖ్య నాయకులతో అంతర్గాం, పాలకుర్తి మండలాల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టీపీసీ ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం ఎల్‌బీ నగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత, వేగం, మరియు అవసరమైన సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, పనులు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం, పరుశురాం నగర్ వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ.. విద్యా మరియు మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య కార్పోరేటర్ సూర్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి -- జైళ్ల శాఖ డీజి సౌమ్య మిశ్రా



సూర్యాపేట జిల్లా టౌన్ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్):-

అజాగ్రత్తగా ప్రయానంతో ప్రాణాలకు ముప్పురోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ -- అలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా నుండి రోడ్డు భద్రత పై నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పిల్లలమర్రి వద్ద బ్లాక్ స్పాట్స్ లను పరిశీలించిన తదుపరి రుద్ర0గి కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ శాఖ ఆద్వర్యంలో విద్యార్దులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నలమద పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ కలిసి పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక



కాల్వ శ్రీరాంపూర్/ ఏప్రిల్ 18 /అక్షరం న్యూస్:

మండలంలోని గంగారం గ్రామ పంచాయతీలో గల ఉషన్న పల్లి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నికలు ఫార్మర్ ఐడిసి చైర్మన్ ఈదశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు గత ఆలయ కమిటీ సభ్యుల పదవీకాలం పూర్తి కావడంతో నూతన కమిటీ నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు గోనే సంజీవరెడ్డి పురోహితులు అంబరీష్ శర్మ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన గ్రామ ప్రజలందరికీ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయంగా కృషి చేస్తామన్నారు ఆలయ నిర్మాత మాజీ ఐ డి సి చైర్మన్ ఈద శంకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అధ్యక్షులుగా గోనే సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు ముష్కే రవి, ప్రధాన కార్యదర్శి మంద రాజిరెడ్డి, సహాయ కార్యదర్శి అనుముల రాజిరెడ్డి, కోశాధికారి ముస్కు సతీష్, కార్యవర్గ సభ్యులుగా ముస్కు శ్రీనివాస్, కూస సతీష్, ముస్కు అశోక్, ఆవుల తిరుపతి, ముస్కు డిగ్రీ తిరుపతి, అనుముల సుధారాణి, బండారి సంపత్, పెంట రాయమల్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# మహిళా బిల్లు ఆమోదం పొందకపోవడంపై బీజేపీ ఆధ్వర్యంలో నిరసన..



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం గోదావరిఖని చౌరస్తాలో ఆందోళనకు దిగారు. కేంద్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు కట్టుబడి ఉన్నప్పటికీ, బిల్లు అమలులో ఆలస్యం జరుగుతుండటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మహిళా నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం దేశ అభివృద్ధికి దోహదం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు.ఆందోళనలో పాల్గొన్న నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై విమర్శలు గుప్పించారు. మహిళా హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బల్మూరి వనిత మహిళా మోర్చా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేయడానికి ప్రయత్నించారు. పోలీసుల జోక్యంతో విరమించుకున్నారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్



కాల్వ శ్రీరాంపూర్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు రైతులు సంఘ ప్రతినిధులు స్థానిక నాయకులు అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథక పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని ఆయన కోరారు రైతులను మోసం చేస్తే సహించేది లేదని దళారులను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,మాజీ ఎంపీపీ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, స్థానిక సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివరామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు, ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షులు ఎండి రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, రామచంద్రం, మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# పెరిక సంఘం జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కార్యవర్గం ఎంపిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని గౌతమి నగర్ లో ఉన్న ఎస్.ఏ ఫంక్షన్ హాల్‌లో పెరిక కుల సంఘం సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు . జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కుల బంధువులు హాజరై సంఘ ఐక్యతను చాటారు.పెద్దపల్లి జిల్లా పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమం, యువత పురోగతి వంటి ముఖ్య అంశాలపై చర్చలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు మద్ద లింగయ్య, అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీత విజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, కరీంనగర్ అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్, యువజన విభాగం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పొకల నాగయ్య, సీనియర్ నాయకులు మీసా అర్జున్ రావు, బోడకుంటి చొక్కయ్య, దుండె మల్లేశం హాజరయ్యారు.రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మార్త రాజేశం, మంచిర్యాల అధ్యక్షుడు బొడ్డు శంకర్ సహా పలువురు నాయకులు పాల్గొని సంఘ బలోపేతంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, యువత ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. సమాజ ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం జిల్లా అధ్యక్షులుగా దుండెమల్లేశం ని, అసోసియేట్ జిల్లా అధ్యక్షులుగా గోవిందుల ఆనంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ఎన్టీపీసీ సెయింట్ క్లియర్ స్కూల్లో నూతన విద్యార్థి నాయక మండలి ప్రమాణ స్వీకారం




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ పరిధిలోని సెయింట్ క్లేర్ హై స్కూల్‌లో శనివారం జరిగిన నూతన విద్యార్థి నాయక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. విద్యార్థుల క్రమశిక్షణ, శ్రద్ధతో వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌టీపీసీ ప్రాజెక్టుల విభాగం జనరల్ మేనేజర్ బినోయ్ జోస్ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. గౌరవ అతిథులుగా సిస్టర్ అపోలెనా, ఫాదర్ రాయప్ప రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు రేవరెండ్ ఫాదర్ ఏ. డొమినిక్ విద్యార్థులకు నాయకత్వం బాధ్యతతో కూడినదని, క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమని వివరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులు తమ విధులను నిజాయితీతో నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. విద్యార్థుల నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు విజయవంతం కావాలని అతిథులు ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

- **ఎస్ ఐ గణేష్**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -18(అక్షరం న్యూస్ )

రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ ఐ గణేష్ కోరారుఅరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమం లో ముస్తాబాద్ మండలం లోని నామపూర్, గూడెం గ్రామ ల మధ్య రోడ్డు మూల మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు చెట్ల కు రేడియం స్టిక్కర్లు ఏర్పటు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు,రోడ్డు ప్రమాదాలను తగ్గించెందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు

## ఎఫ్సీఐ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆర్ ఎఫ్ సి ఎల్ ఫైర్ వింగ్ విన్యాసాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీపురం గేట్ జి పి ప్రాంతంలో కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో నేషనల్ ఫైర్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగ శుక్రవారం ఎఫ్సిఐ గేట్ జిల్లా గేట్ జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ , రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ సంస్థ ఫైర్ సేఫ్టీ మేనేజర్ రవికిరణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విమల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇదే కార్యక్రమంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం కింద సి ఎస్ ఆర్ హెచ్ ఆర్ మేనేజర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు.





## 41వ డివిజన్ జవహర్ నగర్ ఏరియాలో మురుగునీటి కాలువలలో పూడిక తీత



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పునర్నిర్మాణంలో భాగంగా చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా తమ పాలకవర్గం పని చేస్తున్నదని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శనివారం 41 వ డివిజన్ ఎల్ బి నగర్ లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ మార్కాపురి సూర్య తో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా డివిజన్ లోని ప్రదాన మురుగునీటి కాలువతో పాటు ఇతర కాలువల్లో కూడా పూడిక తీయించి నీళ్ళు సాఫీగా ప్రవహించేలా ఏర్పాట్లు చేశారు. కాలువలో ప్రవహానికి ఆటంకం కలిగిస్తూ పెరిగిన పిచ్చి చెట్లను , కొమ్మలను తొలగించడంలో మేయర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు కూడా పాలు పంచుకున్నారు. బ్లేడ్ మిషన్ సహాయంతో చెట్ల కొమ్మలను నరకడంలో సహకరించారు. కాలువలో చెత్త వేయకుండా మునిసిపల్ సిబ్బందికి ఇవ్వాలని స్థానికులకు తాను స్వయంగా చెప్పడంతో పాటు ఇంటింటా తిరుగుతూ అవగాహన కల్పించాలని మెప్మా ఆర్ పి లను మేయర్ ఆదేశించారు. ఇల్లు , శరీరం ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో తమ వీధిని కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెత్త బయట పడవేసే వారికి జరిమానాతో పాటు మునిసిపల్ సేవలను కూడా నిలిపివేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ . పి వి. రామన్ , డి ఇ .ఇ లు జగదీష్ , అఫ్తాబ్ , ఎ ఇ మనోజ్ , టి పి ఎస్ నవీన్ , టి పి బి ఓ కళ్యాణ్ , ఎలెక్ట్రికల్ ఎ ఇ రాంజీ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -18(అక్షరం న్యూస్ )

కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటు, విభజనపై పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలను ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. శనివారం ఆ పార్టీ కార్యలయం లో మండల అధ్యక్షులు బుంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పటు చేసి మాట్లాడారు. వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆశయాలను, అమరవీరుల త్యాగాలను అవమానించేలా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే నిరసనలు ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ తో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు తేజస్వి సూర్య చేసిన అభ్యంతర వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలను క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మన్ మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్,ముస్తాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ ప్యాక్స్ డైరెక్టర్ కట్ట బాపు రావు, పల్లె సత్యం గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## కోమల్ల టోల్ ప్లాజా వద్ద "అరైవ్ --అలివ్ " కార్యక్రమం




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 18 : రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసులు చేపట్టిన " అరైవ్ అలివ్" క్యాంపెయిన్ ప్రచారంలో భాగంగాశనివారం కొమల్ల టోల్ ప్లాజా వద్ద రఘునాథపల్లి పోలీసులు వినూత్నంగా ఎన్ఫోర్స్మెంట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణంగా వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించే పోలీసులు, క్యాంపెయిన్ లో భాగంగా ఒక్క చలాన్ కూడా వేయకుండా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. రఘునాథపల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో వాహనదారులను ఆపి, అతివేగం మరియు అజాగ్రత్త వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. సురక్షిత ప్రయాణ నియమాలను పాటిస్తామని హామీ ఇచ్చిన వాహనదారులను అభినందిస్తూ, వారి వాహనాలపై "అరైవ్ అలివ్ ఛాంపియన్ 2026" స్టిక్కర్లను పోలీసులు స్వయంగా అంటించారు. ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతోనే ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు స్వీయ రక్షణపై దిశానిర్దేశం చేశారు.




## రామగుండంలో నివసించే ప్రతి ఒక్కరూ జన గణ లో నమోదు చేసుకోవాలి..

- **కమిషనర్ అరుణ శ్రీ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండంలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ ఇక్కడే జన గణన లో నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. జన గణన లో పాల్గొంటున్న ఎన్యూమరేటర్లు,సూపర్ వైజర్లకు శనివారం ఎన్ టి పి సి లోని కాకతీయ కళ్యాణ మండపం లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ స్వస్థలం ఏదైనప్పటికీ స్థానికంగా నివాసం ఉండేవారందరూ జనాభా లెక్కల్లో వివరాలు ఇవ్వాలని కోరారు. అద్దె గృహం , స్వంత గృహం తో సంబందం లేకుండా జనాభా లెక్కల్లో తప్పనిసరిగా ఇక్కడే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ దఫా జనాభా లెక్కల్లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ అంటే ఎవరి వివరాలు వారే ఆన్ లైన్ లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు. తద్వారా సమయం కలిసిరావడంతో పాటు పొరపాట్లకు తావు ఉండదని అన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. ఎన్యూమరేటర్లు,సూపర్ వైజర్లు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవడంతో పాటు ఇతరులకు ఈ విషయంలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీ హరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ శిక్షణా కార్యక్రమం సోమ ,మంగళ వారాల్లోనూ కొనసాగనుంది.



## తెలంగాణ ఉద్యమకారుల సభకి తరలిన ఉద్యమకారులు



ఓదెల/పెద్దపల్లి ఎప్రిల్ 18(అక్షరం న్యూస్)

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలిఉద్యమకారులు జీవితాలను త్యాగం చేస్తేనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందిలిపెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు హైదరాబాద్ తార్నాకలో మర్రి కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల సభకు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు...ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని...రాష్ట్రం వస్తే ఈ ప్రాంత ప్రజల బతుకులు మారుతాయి అని ఎన్నడు వినతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తెలిపారు.మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి సలం మరియు పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద , మధ్యతరగతి ఉద్యమకారులు ఉన్నారని...రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు...దానికోసం రాష్ట్రంలో ఉన్న మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎంపీలు , ప్రజాప్రతినిధులు అందరు ఉద్యమకారుల సంక్షేమం కోసం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు...ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు...

## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -18(అక్షరం న్యూస్):

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, ు పాల్గొన్నారు.

## టీచర్ కళ్ళు సజీవం..!

- రోడ్డు ప్రమాదంలో వెన్నెల మరణం
- నేత్రదానంతో ఇద్దరికి చూపు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఓ యువ టీచర్, తన మరణానంతరం కూడా సమాజానికి వెలుగునిచ్చింది. గోదావరిఖని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన మేరుగు వెన్నెల (26) అనే ప్రైవేట్ స్కూల్ టీచర్ శనివారం జరిగిన ప్రమాదంలో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించారు. వివరాల్లోకి వెళ్తే.. ఆర్ఎఫ్‌సీఎల్‌లోని ఓ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న వెన్నెల, శనివారం ఉదయం స్కూటీపై పాఠశాలకు వెళ్తుండగా ఇంద్రనగర్ ప్రధాన రహదారి మూలమలుపు వద్ద డీసీఎం వ్యాన్ ఢీకొంది. ఈ ప్రమాదంలో వెన్నెల తీవ్రంగా గాయపడగా, తలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతురాలికి భర్త శ్యాం కుమార్, మూడేళ్ల కుమారుడు ఉన్నారు. కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచెత్తిన ఈ ఘటనలోనూ, మానవతా విలువలను నిలబెట్టే నిర్ణయం తీసుకున్నారు. ఆమె కళ్లను దానం చేసి మరో ఇద్దరికి చూపునిచ్చేలా కుటుంబ సభ్యులు ముందుకు రావడం ఆదర్శంగా నిలిచింది. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ ఆధ్వర్యంలో కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్. వాసు, వెల్డి కవిత అనంతరాములు, శశికళ, తాడబోయిన రాములు, రఘురామ్ తదితరులు, అలాగే లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్, కజాంపురం జయప్రద రాజేందర్ కుటుంబ సభ్యులను అభినందించారు.

# మహిళ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ కూటమి,

# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేపీ శ్రేణులు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -18(అక్షరం న్యూస్ )

కేంద్ర ప్రభుత్వం దశాబ్దాల కాలంగా మహిళలు ఎదురుచూస్తున్న మహిళా బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెడితే ఆబిల్లు ను క్రూరంగా కాంగ్రెస్ కూటమి వ్యతిరేకించి మహిళల వ్యతిరేకిగా నిలిచాయనిముస్తాబాద్ బిజెపి మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి కుమార్ అన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి పై బీజేపీ శ్రేణులు దహనం చేశారు.మునుముందు మహిళలు ఎక్కడ తమ అధికారాన్ని సవాలు చేస్తారో అనే అభద్రతాభావం, భయంతోనే... ప్రతిపక్షాలు 'నారీ శక్తి వందన్ అధినియం' అమలుకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకున్నాయన్నారునాడు యూపియే పాలనలో మహిళల ఆరోగ్యాన్ని, ఆత్మగౌరవాన్ని గాలికొదిలేశారని . నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే మహిళా వ్యతిరేక బుద్ధిని కొనసాగిస్తున్నారన్నారుమండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని, ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన ఈ బిల్లు మహిళల సాధికారతకు దోహదం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించడం ద్వారా మహిళల ఆశలను దెబ్బతీసిందని విమర్శించారు.మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపించారు. మహిళలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,బాధ నరేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు,చిగురు వెంకన్న ,కుడుకల జనార్దన్, కరెడ్ల రమేష్ రెడ్డి,నర్ర ప్రశాంత్, పున్నం అనిల్,పిట్ల రాజు,కాసారపు రవి,నవీన్,పల్లె తిరుపతి,యాదగిరి,కదిరే తిరుపతి,బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## దళారులను నమ్మి మోస పోవదు మొక్కజొన్న

# కొనుగోళ్లు కేంద్రాలో మాత్రమే విక్రయించాలి ప్రభుత్వ విప్

ఓదెల./ పెద్దపల్లి ఏప్రిల్ 18

(అక్షరం న్యూస్) రైతులుదళారులను నమ్మి మోసపోవడ ని ప్రభుత్వం ద్వారా ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలకు మాత్రమే తీసుకువచ్చి విక్రయించాలని అన్నారు సందర్భంగా ఓదెల మండలం, పోత్కపల్లి గ్రామ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో మార్క్‌ఫెడ్ ఏనావర్ మరియు సెంట్ర ఇంచార్జ్ గొట్టి రాజేందర్ తో కలిసి మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అన్నారు.గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు.మొక్కజొన్న క్వింటాకు రూ. 2,400/- మద్దతు ధర నిర్ణయించిందన్నారు రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం ఈ నెల 20 వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో జరగబోయే గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విచ్చేస్తున్న నేపథ్యంలో, బహిరంగ సభను విజయవంతం చేసేలా శనివారం రోజున ఓదెల మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ లు, ముఖ్య నాయకులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తీసుకురావాలని దిశ నిర్దేశం చేసిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో ఏవో భాస్కర్ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్. ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రెడ్డి రజనీకాంత్ సర్పంచు. చిట్ల రామ్ ముదిరాజ్. రంగు మల్లేష్. గంగిశెట్టి ప్రభాకర్ నిమ్మ నాయక్ తంగేళ్ల నరసింహారెడ్డి పల్లె కనకయ్య. నాయకులు పడాల రాజు. ఆకుల మహేందర్ .,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆళ్ల సుమన్ రెడ్డి, అంబాలా కొమురయ్య, కంకణాల భాస్కర్ రెడ్డి బొంగోని. శ్రీనివాస్ విజేందర్ రెడ్డి, ఆకుల మహేందర్, సోప్పరి రాజయ్య ముదిరాజ్. రాగిడి శ్రీనివాసరెడ్డి కట్కూరు. సమ్మ రెడ్డి ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# సురక్షితంగా చేరుకోండి.. సజీవంగా ఉండండి

- ఆర్ జీవన్ ఏరియాలో భద్రత వారోత్సవా

జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 18: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా రామగుండం ఆర్.జీ--1 ప్రాంతంలో శనివారం విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.





జీడీకే--5 ఓపెన్‌కాస్ట్ ప్రాంగణంలో "సురక్షితంగా చేరుకోండి -- సజీవంగా ఉండండి" అనే నినాదంతో రహదారి భద్రతపై అవగాహన సదస్సు, ద్విచక్ర వాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు.

ఆర్.జీ--1 ప్రాంత సాధారణ మేనేజర్ డి. లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామగుండం సహాయ పోలీసు కమిషనర్ మడత రమేష్, రవాణా శాఖ మోటారు వాహన పరిశీలకుడు కె. సంతోష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం జెండా ఊపి ద్విచక్ర వాహన ర్యాలీని ప్రారంభించారు.

ఇక ప్రాంతంలోని వివిధ గనులు, విభాగాల్లో కూడా రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సివిల్ విభాగంలో టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, జీడీకే 1 మరియు 3 ఇంక్లైన్ గనుల్లో ఏజెంట్ యల్. రమేశ్, మేనేజర్ సుదీర్ జక్కుల్వార్, జీడీకే-11 గనిలో మేనేజర్ బి. మల్లేశం, భద్రతా విభాగంలో వీరారెడ్డి తదితరులు ఉద్యోగులకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా తల రక్షణ కవచం ధరించాలని, కారులో ప్రయాణించే వారు సురక్షిత బెల్టు ధరించాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు.

మోటారు వాహన పరిశీలకుడు కె. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి డి. రమేష్, సహాయ మోటారు వాహన పరిశీలకుడు ప్రదీప్ సాగర్, ఏరియా ఇంజనీర్ కె. రామ్మోహన్, భద్రతా అధికారి సాయి ప్రసాద్, మేనేజర్ అనిల్ గబాలే, భద్రతా అధికారి పొనుగోటి శ్రీనివాస్, కార్మిక సంఘ ప్రతినిధి పెరుమాళ్ల శ్రీనివాస్, భద్రతా విభాగ అధికారి వీరారెడ్డి, పిట్ ఇంజనీర్ పి. రమేష్, సర్వే అధికారి దీటి చంద్రమౌళి, కార్మిక సంఘ నేత గుర్రం ప్రభుదాస్‌తో పాటు సింగరేణి ఉద్యోగులు, భద్రతా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ రహదారి భద్రత పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు.



## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్/ఏప్రిల్18 /అక్షరం న్యూస్ :

ప్రజా పాలన ప్రగతి ప్రణా ళికలో భాగంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం నారాయ ణఖేడ్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. నారాయణఖేడ్ నియోజకవర్గ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి ఎమ్మె ల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతి థిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూశాంతిభద్రతల పరిరక్షణతోపాటు, సామాజిక బాధ్యతగా 'అరైవ్ అలైవ్' వంటి కార్యక్రమాల ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంపై పోలీస్ శాఖను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. రో డ్డుపై వెళ్లేటప్పుడు ఫోన్ మాట్లాడడం కానీ మద్యం తాగి వాహనం నడపరాదని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాల ని అన్నారు త్వరలోనే లైసెన్స్ డ్రైవ్ ఇన్సు రేషన్ మేలాలను నిర్వహిస్తామని దీనిని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారుప్రతి ఆరోగ్యవంతుడైన యువకుడు రక్తదానం చేయడానికిముందుకురావాలని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతినదని,పైగా ఉత్సాహంగా ఉంటారని తెలిపారుఈ కా ర్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంక ట్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి సిఐలు, శ్రీశైలం,రామకృష్ణ, వెంకటేశ్వరరావు,దుర్గా రెడ్డి, ఎస్సైలు,స్థానిక పోలీస్ అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు,ప్రజా ప్రతినిధు లు,వైద్య సిబ్బంది, ముంతాజ్ ,బాణాపురం రాజు, షారుఖ్ ఖాన్,మహేష్ చౌహన్, కౌన్సి లర్ సుబూర్ రక్తదానం చేసిన స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై బూత్ ల వారీగా ప్రజలకు అవగాహన కల్పించాలి

- ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కు మెమోరండం అందచేత



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 18/అక్షరంన్యూస్ :

ఎస్ ఐ ఆర్ సర్వే గురించి ప్రజలు అపోహలకు గురవుతున్నారని, దీనిపై ప్రజలకు స్పష్టత రావాలంటే బూత్ ల వారీగా బిఎల్ ఒ లను నియమించి ప్రజల కు అవగాహనకల్పించాలని ముస్లిం వెల్ఫేర్ కమిటీఅధ్యక్షుడుషేక్ గయాజుద్దీన్అన్నా రు శనివారం ఆయన ముస్లిం వెల్ఫేర్ కమి టీ సభ్యులతోకలిసిఆర్డిఓ ప్రభాకర్ కు విన తి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టులో పేరు లేని వారు ఎటువంటి పత్రాలను సమర్పిం చాలో ప్రజలకు ముందుగానే బిఎల్ఓ ల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు దీనివల్ల ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా అవసరమైన ధ్రువ పత్రాలను వారు ముందుగానే సమకూర్చుకుంటారని దీని వల్ల ఎవరికి నష్టం వాటిల్లకుండా ఉంటుం దని తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ మీ ర్ అజీజు రహ్మాన్ ముకరం యూనుస్ అ హ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు

## బీటీ రోడ్డు సర్వే పనులను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 18/అక్షరంన్యూస్:

బీటీ రోడ్డు నిర్మాణానికి ఇం జనీరింగ్ అధికారులుచేపట్టిన సర్వే పనుల ను ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాం త్ శనివారం పరిశీలించారు.ఎల్లారెడ్డినిజాం సాగర్ ప్రధాన రోడ్డు నుంచి మున్సిపల్ పరి ధిలోని11వ వార్డు లింగారెడ్డి పేట్ గ్రామ శి వాజీ విగ్రహం వరకు, 910 మీటర్ల బీటీ రో డ్డు పనులను చేపట్టడం కోసం టోటల్ మీ టర్ తో సర్వే పనులు చేపట్టారు.ఈ సంద ర్భంగా చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో మంజూరైన ఎస్డీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులు త్వరలో చేపట్టడం జరుగుతోంద న్నారు.ఈకార్యక్ర మంలో ఆయన వెంట కౌ న్సిలర్లు గాదె తిరుపతి,ఎరుకలదశరథం,త దితరులు సంబంధిత అధికారులు పాల్గొ న్నారు.

### ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ

## రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి

- డిఎస్పీ ఆదినారాయణ
- కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరైవ్ -ఎలైవ్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /18 ఏప్రిల్ /అక్షరం న్యూస్:

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని



ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న ఎరైవ్ -ఎలైవ్ ప్రోగ్రాంలో వాహనదారులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు. హెల్మెట్,సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు. ప్రజల భద్రత,శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





## గిరిజన ప్రాంతాలకు వైద్య సేవల్లో నూతన దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు

- భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్య పీజీ కోర్సులకు రాష్ట్ర ప్రభుత్వ కసరత్తు

భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా /18 ఏప్రిల్/ అక్షరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను బలోపేతం చేయడానికి తీసుకున్న కీలక నిర్ణయంగా, రాష్ట్రంలో తొలిసారిగా స్టాండ్ అలోన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (గ్రా+) కోర్సులు ఏరియా ఆసుపత్రుల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, కింగ్ కోటి, పటాన్‌చెరు ఆసుపత్రులతో పాటు గిరిజన ప్రాంతాల్లోని ఎంతో కీలకమైన భద్రాచలం ఏరియా ఆసుపత్రి కూడా ఎంపిక కావడం విశేషం. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాలలో ప్రతి విభాగానికి 4 చొప్పున పీజీ సీట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించబడింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఈరోజు డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు ని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( డి ఎం ఈ) కార్యాలయానికి పిలిపించి, సంబంధిత ఆసుపత్రికి అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు పూర్తి చేశారు . నేడు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎం సి) రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన చర్యలు పూర్తిచేయబడగా, దరఖాస్తును సోమవారం సమర్పించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తూ, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పీజీ కోర్సులు ప్రారంభించేందుకు విశేష కృషి చేస్తున్నదని,ఇది భద్రాచలం పరిసర గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు మరియు వైద్య విద్యలో ఒక పెద్ద ముందడుగుగా నిలుస్తుంది అని స్పెషలిస్ట్ వైద్యులు , అత్యాధునిక వైద్య సదుపాయాలు, పరికరాలు, నూతన సేవల లభ్యత పెరగడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి అని డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు తెలిపారు .




## జూదస్థావరంపై మెరుపు దాడి: ముగ్గురి అరెస్టు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 18/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరి ధిలోని జంగమాయపల్లి గ్రామశివారులో అ క్రమంగా జూదంఆడుతున్నట్లు అందిన స మాచారం మేరకు,ఎస్సైబి. మహేష్ కుమా ర్ పోలీస్ సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించారు.ఈదాడిలోజూదం ఆడుతు న్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసు కున్నారు.వారి వద్ద నుండి 20,160 నగదు తో పాటుఒక మొబైల్ ఫోన్, 2మోటార్ సైకి ళ్లను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ వెల్లడించారు

## వడదెబ్బతో రైతు మృతి





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 18/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని అడవిలింగాల గ్రామానికి చెందిన రై తు లింగాలరాములు (59) వడదెబ్బకు గు రై శుక్రవారం మృతి చెందాడు. స్థానిక ఎస్ ఐ బి మహేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారంరాములు శుక్రవారం ఉదయంతనపొలంలోపనులుముగించుకునిసాయంత్రం4 గంటలసమయంలోఇంటికి వచ్చాడు. కొద్దిసేపటి తర్వాతమరో పొలానికినీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. రాత్రిఅయినా తిరిగి ఇంటికి రాకపోవడంతోకుటుంబ సభ్యులుఆందోళన చెందారు. దీంతో ఆయన కుమారులు పొలానికి వెళ్లి చూడగా రాములు పొలం గెట్టుపైఅపస్మారక స్థితిలో పడిఉన్నట్లు గుర్తిం చారు. వెంటనే ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరిశీ లించిఅప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు.మృతుడికుమారుడుబాగయ్య ఇచ్చి న ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యా ప్తు చేస్తున్నట్లుఎస్ఐ మహేష్ వెల్లడించారు.

## పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/18 ఏప్రిల్/అక్షరం న్యూస్ :
పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలకు తెలియజేయునది ఏమనగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయని కళాశాల ప్రధానాచార్యులు బండి శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా మే నెల 13వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్ష జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షకు సమగ్రంగా సిద్ధం కావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.శిక్షణా తరగతులు ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 7989103692 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## చేపలవేటకువెళ్లి వ్యక్తిమృతి

- **ఎస్ ఐ: బి.మహేష్ కుమార్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 18/అక్షరం న్యూస్:
ఎల్లారెడ్డి మండలం బ్రాహ్మ ణపల్లి గ్రామానికి చెందిన మాటూరి మల్లేష్ (33) చేపలు పట్టేందుకు వెళ్లి దురదృష్టవ శాత్తు మృతి చెందిన ఘటన శనివారం చో టుచేసుకుంది. పట్టణ ఎస్ ఐ బి. మహేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మల్లేష్ తన మిత్రుడుసాయితో కలిసి శనివారం ఉ దయంరుద్రారం గ్రామశివారు లోని నిజాంసా గర్ బ్యాక్ వాటర్ వద్ద చేపలుపట్టేందుకువె ళ్లాడు.చేపలు పడుతున్న క్రమంలోమరో గ ట్టుకు వెళ్లేందుకు వలనుతనవెంటపట్టుకు ని నీటిలో ఈదుకుంటూవెళ్తుండగా,వల అ తని కాళ్లకు చుట్టుకుంది.దీంతోఈత కొట్టలే క నీటిలో మునిగిఊపిరాడక మల్లేష్ మృతి చెందాడని మృతుడి భార్యసౌజన్య ఫిర్యా దు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేప ట్టినట్లు ఆయన తెలిపారు.

## మహిళా బిల్లు వీగిపోయినందుకు బిజెపి నిరసన



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 18/అక్షరం న్యూస్ –:
కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళల కోసం ప్రవేశపెట్టిన మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కు సంబంధించిన బిల్లును కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి సభ్యులు వ్యతిరేకించి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా బిల్లు విగీన దానికి నిరసనగా శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మందమర్రి మార్కెట్ ఏరియాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు వ్యతిరేకమని మరోసారి రుజువైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి బిల్లును వారు వ్యతిరేకించడం ద్వారా ఇది స్పష్టమైందని అన్నారు. భవిష్యత్తులో ఖచ్చితంగా మహిళలకు రిజర్వేషన్ తీసుకొస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు దీక్షితులు, పట్టణ ఇంచార్జ్ సంజీవరావు, సీనియర్ నాయకులు రోడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, శనిగరం శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఓదెలు, గాదె రాములు, మహిళా నాయకురాళ్ళు ప్రియాంక, సంధ్య, రజిత, శ్రీలత, రమ్య రాణి, కమల, స్వరూప, పట్టణ కార్యదర్శి దుర్గం సత్యంబాబు, గణపతి, ఓం ప్రకాష్, శంకర్ తదితరులు పాల్గొన్నారుల

## ఏఐని వినియోగించుకోవాలి పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ –:
ఏఐ సాంకేతికత వినియోగించుకోని పనితీరులో వేగం, సామర్థ్యం పెంచాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం ఏఐ వినియోగంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొంటూ తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను నేర్చుకుని, తమ దైనందిన విధుల్లో అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన, నాణ్యమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, సంబంధిత అధికారుల, శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /18 ఏప్రిల్/ అక్షరం న్యూస్:
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు సంబంధించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులపై చర్చించాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.






జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు జిల్లాలో సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుద్ధ్యం, మరమ్మత్తు పనులు చేపడతామని, విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడంతో పాటు వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తామని తెలిపారు. రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ జనగణన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వయంగా ఆన్‌లైన్ నమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడనున్నందున అవసరమైన సాంకేతిక సదుపాయాలు కల్పించి, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆగమవుతున్న సింగరేణి సూపర్ బజార్లు

- **నెల నుండి సరుకులు లేక ఇబ్బంది పడుతున్న సింగరేణి కార్మికులు**
- **పని చేయకుండా చోద్యం చూస్తున్న సూపర్ బజార్ యాజమాన్యం,వెంటనేసూపర్ బజార్ల సేవలు అందుబాటులోకి తీసుకురావాలి (ఏఐటీయూసీ) కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/18 ఏప్రిల్/ అక్షరం న్యూస్:1974 సంవత్సరమునకు పూర్వం ఉన్న సింగరేణి కాలరీస్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ ను నాటి సిఎండీ శ్రీ బి.ఎన్, రామన్ సెంట్రల్ స్టోర్స్ లో



సభ్యులుగా ఉన్న ఆయన సింగరేణి కార్మికులకు అన్ని వస్తువులు ఒకే చోట లభించాలని సదుద్దేశ్యంతో సూపర్ బజార్ గా మార్చి నిత్యావసర వస్తువులు, మందులు, దుస్తులు, స్కూటర్లు వైన్ షాపులను విదేశీ వస్తువులను కార్మికులకు అందించే విధంగా రూపాంతరం చేసారు. అన్ని ఏరియాల లో ఉన్న అలాంటి సూపర్ బజార్లు నేడు కనుమరుగై 26 కౌంటర్ల నుండి 9 కౌంటర్లకు కుదించ బడ్డాయని అన్నారు. అదేవిధంగా అన్ని ఏరియాలలో 18 ఎల్.పై. గ్యాస్ కౌంటర్లు నడుస్తున్నాయని,గత నెల రోజులుగా సూపర్ బజార్ కౌంటర్లలో సరుకులు లేక వెలవెల బోతున్నాయని పేర్కొన్నారు,కార్మికులకు రూ.10 వేల వరకు క్రెడిట్ సౌకర్యం ఇస్తున్నా కానీ సరుకులు లేక కార్మికులు కొనుగోలు చేయలేక పోతున్నారని, కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనుతిరిగి వెళ్లిపోతున్నారని,సూపర్ బజార్లకు కావలసిన సరుకులను మరియు వస్తువులను హైదరాబాద్ లోని మెట్రో మాల్ నుండి కొనుగోళ్లు చేస్తున్నారు. వారికి నిర్ణీత సమయంలో డబ్బులు చెల్లించనందున వారు సరుకులను పంపడం నిలిపివేశారని అన్నారు.ఈ మెట్రో మాల్ వారు ఇతర కంపెనీ లు అయినట్టి గోద్రెజ్, ఐటీసీ మరియు హైదరాబాద్ లోని హోల్ సేల్ మార్కెట్ బేగం బజార్ ల కంటే కూడా అధిక మొత్తానికి సూపర్ బజార్లకు సరుకులను సప్లై చేస్తున్నారని. ఆ నిత్యవసర సరుకులు కూడా కొద్దీ కాలంలో కాలం చెల్లె వస్తువులను సప్లై చేస్తున్నారని. వాటిని ఈ మాలు వారు వెనక్కి కూడా తీసుకోరు. అధిక మార్జిన్ ఇచ్చే వారి వద్ద సరుకులు కొనకుండా మెట్రో వారి వద్ద సరుకులు కొనడం లో ఆంతర్యం ఏమిటో అర్థం కాకుండా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరుకులు లేవని ప్రశ్నిస్తే కొనడానికి డబ్బులు లేవని సమాధానం చెబుతున్నారని. సూపర్ బజార్లను పర్యవేక్షించడానికి సింగరేణి కాలరీస్ కంపెనీ ఎండీ గా ఒక జనరల్ మేనేజర్ స్థాయి అధికారిని అదే విధంగా ఒక ఫైనాన్స్ మేనేజర్ ని, ముగ్గురు పర్సనల్ మేనేజర్ అధికారులని లక్షలాది రూపాయల జీతాలు, సౌకర్యాలు కల్పించి నియమించింది అయినా కానీ సూపర్ బజార్ల మీద పర్యవేక్షణ జరపకుండా సూపర్ బజార్లను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతం లో దీపావళి పండుగలకు సూపర్ బజార్ల ద్వారా దీపావళి బాణ సంచా కూడా కార్మికులకు విక్రయించేవారని. ఆనాడు లక్షల్లో లాభాలు



వచ్చేవని. గత రెండు సంవత్సరాలు గా దీపావళి బాణ సంచాను పూర్తిగా నిలిపివేయడం ద్వారా కార్మికులు అసౌకర్యానికి గురవవుతున్నారు. మరియు సూపర్ బజార్లకు కూడా లక్షలాది రూపాయల్లో నష్టం వాటిల్లుతుంది. గతం లో సూపర్ బజార్ల ద్వారా ఎయిర్ కండిషనర్లు, ఎల్ డి టీవీ లు, ఫ్రిడ్జి లు, ఎయిర్ కూలర్లు ఇతర ఎలక్ట్రానిక్



వస్తువులు అమ్మి లాభాలు గడించిన సూపర్ బజార్ నేడు నష్టాల్లో వెల వెలబోతుందుని అన్నారు. ఇప్పుడు ఆ ఊసే లేదు ఎండా కాలం సీజన్లో కార్మికులు ఏసి లు, ఫ్రిడ్జ్ లు, కూలర్ల కొరకు సూపర్ బజార్ ల చుట్టూ తిరుగుతున్నా కానీ వాటిని అందుబాటులో ఉంచక పోవడంతో కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనుభవం లేని సిబ్బంది తో ఆన్యుయల్ రిటర్న్ చేయించి ఐ.టి శాఖకు సబ్మిట్ చేయడం వల్ల ఐ. టి మరియు జి.ఎస్.టి లు అధిక మొత్తంలో కట్టడం వలన సూపర్ బజార్లకు భారంగా మారాయి, ఏరియాలలోని సూపర్ బజార్ కౌంటర్లలో అధికారుల తనిఖీల్లో సిబ్బంది చేతి వాటం వల్ల లక్షల కొద్దీ రూపాయలు దుర్వినియోగం అయినట్టుగా తేలినా కానీ వారి మీద చర్యలు శూన్యం. ఎల్ పి గ్యాస్ విషయానికి వస్తే డిడి లు సమయానికి కట్టకుండా తాత్సారం చేయడం వల్ల ఆయిల్ కంపెనీ లు గ్యాస్ సీలిండర్లను టైం కు పంపడం లేదు. కస్టమర్లకు గ్యాస్ కంపెనీ ల నుండి ఓటీపీ వచ్చినా కానీ 10 రోజుల వరకు గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయడం లేదు. ఈ విషయం లో మణుగూరు మరియు రుద్రంపూర్ లో కూడా ఎల్.పి. గ్యాస్ గోడౌన్ ల వద్ద కార్మికులు ఆందోళన చేయడం జరిగింది. గ్యాస్ డెలివరీ సిబ్బంది ఆగడాలకు హద్దే లేదు, వారి మీద అధికారుల నియంత్రణ లేదు. ఈ సూపర్ బజార్లకు ఎన్నికలు జరిగి 10 సంవత్సరాలు దాటింది. 4 సంవత్సరాల క్రితం జిల్లా కో–ఆపరేటివ్ అధికారి ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసిన కూడా నేటికీ ఎన్నికల ప్రక్రియకు అధికారులు పూనుకోవడం లేదు. ఈ మధ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారు సూపర్ బజారుకు ఎన్నికలు నిర్వహించాలనే విషయంలో సూపర్ బజార్ అధికారులను పిలిచి



మంద లిచినట్లు గా సమాచారం, సూపర్ బజార్ కు సంబందించిన కొన్ని ఆస్తులు (స్థలాలు) అన్యాక్రాంతం అవుతున్న కానీ అటు సింగరేణి అధికారులు, ఇటు సూపర్ బజార్ అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్నిటి మీద చాలా కాలంగా హై కోర్ట్ లో కేసులు నడుస్తున్నాయి. వాటి పురోగతి ఏంటో ఎవరికీ తెలియవు. అసలు సింగరేణి వ్యాప్తంగా ఉన్న సూపర్ బజార్లలో ఏరోజు ఎంత అమ్మకం జరిగిందో, ఎంత సరుకు స్టాక్ ఉందో చెప్పే స్థితిలో





లేరు. కంప్యూటర్ నెట్ వర్కింగ్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉన్న కానీ ఆపని చేయరు. కౌంటర్లలో అమ్మినసొమ్మును సిబ్బంది వాడుకున్న సంఘటనలు కోకొల్లలు. ఈ మధ్యనే మణుగూరు లో డిజిటల్ పేమెంట్ ను (ఫోన్ పే) తన స్వంత ఖాతాలోకి ఒక సేల్స్ మ్యాన్ చేయించుకున్నాడు. ఈ ఒక్క విషయం చాలు సూపర్ బజార్ మీద అధికారులు ఎంత శ్రద్ధ చూపిస్తున్నారో అర్థం అవుతుంది.కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన డబ్బుతో పెట్టుబడి పెట్టి నడుపుతున్న ఈ సూపర్ బజార్లను అధికారులు నిర్లక్ష్యం చేస్తూ తమ పదవి కాలాన్ని పూర్తి చేసుకొని వీటిని కనుమరుగయ్యేలా చేయడం అతి దారుణవిషయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మరియు మాజీ వైస్ ప్రెసిడెంట్, ఒక ప్రకటనలో సింగరేణి సూపర్ బజార్ అధికారుల పనితీరును ప్రశ్నించారు.ఇకనైనా సింగరేణి యాజమాన్యం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీకి ఇస్తున్న బడ్జెట్ సపోర్ట్ తరహాలో సింగరేణి సూపర్ బజార్ల కు కూడా ఇచ్చి సూపర్ బజార్ల అభివృద్ధికి పాటుపడీ కార్మికుల అవసరాలను తీర్చాలని, అదేవిదంగా సూపర్ బజార్లను నిర్లక్ష్యం చేస్తూ సరైన పాలన చేయని అధికారుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళా బిల్లు కోసం ఢిల్లీలో దాసరి ఉష పోరాటం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీక్ష



పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ –:

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు బి మని మంజరి అధ్యక్షతన బీసీ మహిళల పోరుదీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, శాసనసభ పక్ష నేత, మాజీ స్పీకర్ సి మధుసూదనా చారి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జాతీయ ఓబిసి సెల్ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, టిడిపి ఎంపీలు బీద మస్తాన్ రావు, అంబిక లక్ష్మీనారాయణ, ఏపీ అధ్యక్షులు కేసన శంకర్రావుతో పాటు దాసరి ఉష, బిసి జెఎసి పెద్దపల్లి జిల్లా చేర్మెన్ ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు

## పార్లమెంట్ లో మహిళా బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేటు



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్ )

పార్లమెంట్ లో 33 శాతం మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకున్నందుకు నిరసనగా బిజెపి చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 33 శాతం రిజర్వేషన్లతో మహిళా అభివృద్ధికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా బిల్లును అడ్డుకొని మహిళల పై కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతను మరోసారి స్పష్టం చేసుకుందని, మహిళలు చట్టసభల్లోకి అడుగుపెడితే ఎక్కడ బీజేపీకి పేరు వస్తుందొనని అక్కసుతో అడ్డుకోవడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు అవమానమని, ఈ చారిత్రక ద్రోహం పట్ల మహిళా లోకం తీవ్ర ఆగ్రహజ్వాలలతో రగిలిపోతోందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్,8 వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు,మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ జిల్లా కౌన్సల్ మెంబర్ గుండేటి శివశంకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్టా కుమార్, చల్ల అనుష్, బీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి,మహిళా మోర్చా అధ్యక్షురాలు పెంచికల రమాదేవి పట్టణ నాయకులు జాగీరి రాజేందర్,బొడిగె ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి చేనేత విగ్రహాన్ని రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయుట గురించి ఎమ్మెల్యేకి వినతి పత్రం




చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ,యువజన సంఘం అధ్యక్షులు పచ్చునూరి తిరుపతి,అనుమల్ల సత్యం అద్వర్యంలో మున్సిపాలిటి తరుపున జరుగుతున్న రోడ్డు పనులలో బాగంగా ప్రస్తుతం ఉన్న మన చేనేత విగ్రహాన్ని రోడ్డు మద్యలోకి మార్చుట కొరకు, కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయుట గూర్చి పట్టణ మరియు యువజన సంఘం కార్యవర్గ సభ్యులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని కలసి విజ్ఞప్తి చేశారు. దీనికి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందించి తప్పకుండా ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చారు. పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు, ప్రధాన కార్యదర్శి వల్లాల జగన్, ముఖ్య సలహాదారులు ఇప్పనపల్లి సాంబయ్య, వల్లాల క్రిష్ణహరి, మహేశుని మల్లేశం, దూస రాము, వల్లాల మహేష్,యువజన సంఘం సభ్యులు కళ్యాణడపు శ్రీనివాస్, సామల వెంకటేష్, మంచికట్ల మల్లేశం, కస్తూరి సాయి దాసరి మునిందర్, ఆడేపు గంగారాజు తదితరులు ఎమ్మెల్యేని కలసిన వారిలో ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళ విభాగాల అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ను సన్మానించిన మొహమ్మద్ అయుబ్





హనుమకొండ జిల్లా/ హనుమకొండ టౌన్/ ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ –:

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళ విభాగాల అధ్యక్షులను నియామకం చేయడం జరిగినది. దీనిలో భాగంగా వరంగల్ జిల్లా నుండి శ్రీమతి ఎర్రబెల్లి



స్వర్ణ ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియమించడం జరిగింది . వీరికి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ విభాగం నేడు హనుమకొండ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో అభినందన సభ నిర్వహించడం జరిగినది. ఈ సభలో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అధ్యక్షులుగా ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను నియమించడం జరిగినది అని వారికి సమానంగా పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జండా మోసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలుగా ప్రత్యేక గుర్తింపు కలిగిన ఎర్రబెల్లి స్వర్ణ ని నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారధి మహేశ్ కుమార్ గౌడ్ కి భారతదేశ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ కి హృదయపూర్వకంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపినారు. మరి ముఖ్యంగా రానున్న రోజుల్లో ఎర్రబెల్లి స్వర్ణ సేవలు ఇంకా కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకోవాలని ఇంకా ఉపయోగించుకుంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన ఎంతోమంది కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలో తేవడానికి కష్టపడ్డ మహిళలను ఎర్రబెల్లి స్వర్ణ గుర్తించి రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో మరియు జిల్లాస్థాయిలో పదవులు కల్పిస్తారని చెప్పి ఆశిస్తూ ఉన్నాను అని ఆయన అన్నారు. ఇటీవల జరుగుతున్న పరిణామాల దృష్ట్యా మహిళా బిల్లు వీగిపోవడం డిలిమిటేషన్ ఆగిపోవడం నిజంగా కూడా దక్షిణాది రాష్ట్రాల్లో జీవిస్తున్న మనందరికీ శుభ పరిణామం కానీ మహిళా బిల్లును రూపొందించి ఆరోజు ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మరి ముఖ్యంగా ఏదైతే 33% చట్టసభల్లో మహిళలు ప్రతినిత్యం వహిస్తున్నారో దానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. ఇయ్యాల కాంగ్రెస్ పార్టీని బిజెపి దాని అనుబంధ పార్టీలు బదనం చేస్తున్నాయి. ఒకే ఒక ఛాలెంజ్ విస్తృతంగా దమ్ముంటే మోడీ మీ బిజెపి పార్టీలో ఒక మహిళను ప్రధాని చేయండి చూద్దాం మేము దగ్గర దగ్గర 50 ఏళ్ల క్రితమే స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ ఉక్కు మహిళను ప్రధానమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. మా పార్టీ అధ్యక్షురాలుగా సోనియాగాంధీని నియమించడం మా కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనం దమ్ముంటే మీరు ప్రధాని పదవిని మహిళకు ఇచ్చి మీ పార్టీ అధ్యక్ష పదవి మహిళలకు ఇవ్వండి చూద్దాం అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ సవాల్





### మున్నూరుకాపుల జనాభాను తగ్గించడం,

# రాజకీయంగా, సామాజికంగా అణచివేసే కుట్రే..

- ఈ తీరును తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు ఎంపీలు, సీనియర్ నేతలు, ప్రముఖులు..
- రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మున్నూరుకాపు కుల గణన పూర్తి తప్పుల తడక అని ఆగ్రహం..
- కుల జనాభాను తగ్గించిన కుట్రలపై మున్నూరు కాపులు పోరాడాలని పిలుపు..
- కోకాపేటలో భవన నిర్మాణాన్ని వేగవంతం చేద్దాం..మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని నిర్ణయం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18( అక్షరం న్యూస్)

న్యూ ఢిల్లీ: మున్నూరు కాపులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అణచివేసేందుకు ప్రభుత్వ స్థాయిలోనే కుట్రలు ప్రారంభమయ్యాయని, వీటిని తక్షణమే తిప్పికొట్టకపోతే కుల సమాజ ఉనికికే ప్రమాదం అని అన్ని పార్టీల మున్నూరుకాపు నేతలు స్పష్టం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు, తమ మీద జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు,పార్టీలు భావజాలాలకు అతీతంగా, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సమాజమంతా ఐక్యం కావలసిన అత్యవసర పరిస్థితి తలెత్తిందని...రాజకీయంగా, సామాజికంగా అణచివేయడానికి,ఆధిపత్య పాలక వర్గాలనుండి, మున్నూరుకాపుల మీద జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులను, వివక్షపూరిత ధోరణులను తీవ్రంగా తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కుల పెద్దలు స్పష్టం చేశారు. ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ పటేల్,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పటేల్,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పటేల్ , పీసీసీ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు వీ. హనుమంత రావు పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ పటేల్ తదితర ప్రముఖులతో మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు సమావేశమయ్యారు. కాగా,గత ప్రభుత్వం మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం కోకాపేటలో 5, ఎకరాల భూమి కేటాయించిన విషయం తెలిసిందే. మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ స్థలంలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆర్థిక వనరులు తదితర సమన్వయలోపాల కారణంగా పనులు ఆలస్యమ వుతున్న నేపథ్యంలో భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యుల ఆధ్వర్యంలో రెండు రోజుల ఢిల్లీ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు, కులం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి సవివరంగా చర్చించారు. త్వరలో కుల పెద్దలు శ్రేయోభిలాషులు, దాతలు తదితరులతో సమావేశమై భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అందుకోసం అవసరమయ్యే, వనరుల సమీకరణ సహా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారని ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు ప్రకటించారు. అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన కుల జనాభాలో మున్నూరు కాపుల సంఖ్యను అత్యంత తక్కువ చేసి చూపించడం దారుణమని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించి చూపడం యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మున్నూరు కాపులను సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కడానికే కుట్ర పూరితంగా జరిగిన పరిణామమని.. చర్చ సందర్భంగా కుల పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన, పరిజ్ఞానం లేకుండా, వాస్తవాలను గ్రహించకుండా,పరిగణలోకి తీసుకోకుండా మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించి మూడు శాతంగా చూపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. ఇందుకు సంబంధించి తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపు సమాజాన్ని ఐక్యం చేసి హక్కులను కాపాడుకునే దిశగా పోరాటాలకు పిలుపునివ్వాలని నిర్ణయించారు. హైదరాబాద్ లో సమావేశమై ఇందుకు సంబంధించిన కార్యాచరణను ప్రకటించనున్నట్లు మున్నూరు కాపు సంఘం,ట్రస్ట్ ఫౌండేషన్ స్పష్టం చేసింది. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రౌతు కనకయ్య పటేల్, సభ్యులు మంగళారపు లక్ష్మణ్ పటేల్,పన్నాల విష్ణువర్ధన్ పటేల్,రమేష్ హజారి పటేల్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్,నాయకులు ఇసంపల్లి వెంకన్న పటేల్, కాశెట్టి కుమార్ పటేల్ ఆవుల రామారావు పటేల్,వెంగళ రమేష్,ప్రముఖ మ్యూజిషియన్ సామల వేణు,మహిళా నేతలు కొణతం దీపిక, ఆకుల శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం కోసం పోషణ్ పక్వాడ

- అంగన్వాడీలో ప్రత్యేక చర్యలు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 వైరా (అక్షరం న్యూస్)

కారేపల్లి మండలం, వెంకట్యా తండా పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ మాట్లాడుతూ పిల్లలు, మహిళల ఆరోగ్యానికి సరైన పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు. సమతుల్య ఆహారం, తగిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి పాలు, గుడ్లు, కూరగాయలు, పండ్లు వంటి పోషకాహారం అవసరమని సూచించారు. పోషణ్ పక్వాడలో భాగంగా గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందిస్తూ, ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పోషకాహారంపై చైతన్యం పెరుగుతోందని తెలిపారు.సమగ్ర పోషణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందన్నారు. పిల్లల ఆరోగ్యం మెరుగుపడేందుకు అంగన్వాడి కేంద్రాల ద్వారా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు హిమబిందు, అంగన్వాడి టీచర్లు జర్పుల శాంతి, బానోత్ కుమారి, గుగులోత్ సుజాత, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్త రాధా, మహిళలు జనయిత్రి, నిరోషా, రమ్య, స్వాతి, లావణ్య, అరుణ, పిల్లలు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేకానికి రావాల్సిందిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వచ్చేనెల 6వ తేది నుండి అత్యంత వైభవంగా నిర్వహించబడనున్న మహా కుంభాభిషేక మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను హైదరాబాద్ సెక్రటేరియట్ లో రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార ఔ పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ద్వారా మర్యాదపూర్వకంగా అందజేశారు .ఈ మహోత్సవాలు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడనున్నాయి ఈ సందర్భంగా మహా కుంభాభిషేకం ద్వారా ఆధ్యాత్మిక అభివృద్ధికి శాంతి సౌభాగ్యాలకు దోహదపడుతుందని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఈ మహోత్సవాలను విజయవంతం చేయడానికి సహకారం అందించాలని మంత్రి ని కోరారు. ఈ కార్యక్రమం అన్నపురెడ్డిపల్లి ప్రాంతానికి ఆధ్యాత్మికంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే కాకుండా భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తుందని ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి, అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు చిన్న జీయర్ స్వామి వారి ట్రస్ట్ సభ్యులు కాలోజీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 /తల్లాడ (అక్షరం న్యూస్)

మాజీ ముఖ్యమంత్రి వర్యులు జలగం. వెంగళరావు తనయుడు జలగం. వెంకట్రావు పుట్టినరోజు వేడుక పాయపూర్ గ్రామంలో మడుపల్లి.రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఏర్పాటు చేసి స్వీట్లు, మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. అదేవిధంగా పేద ప్రజలకు, వృద్ధులకు జన్మదినం పురస్కరించుకొని కొంతమేర ఆర్థిక సహాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐలూరు.చిన్న కృష్ణారెడ్డి, దొబ్బున బోయిన శివ, షేక్.రఫీ, అన్వర్, బబ్లు బాయ్, నరసయ్య,పాషా పాల్గొన్నారు..



## మిట్టపల్లి కృష్ణవేణి కి ఘన నివాళులు

# అర్పించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

- ఘనంగా నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 వైరా ( అక్షరం న్యూస్)





వైరా లోని ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు(నాగి) సతీమణి మిట్టపల్లి కృష్ణవేణి అనారోగ్యంతో ఆకస్మికంగా స్వర్గస్తులయ్యారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వారి భౌతికయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ సంతాపం ప్రకటించారు మిట్టపల్లి కృష్ణవేణి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్ స్థానానికి పోటీ చేసి స్వల్ప తేడాతో ఆమె ఓడిపోయారు. కృష్ణవేణి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని స్థానిక నాయకులు తెలిపారు వారి భౌతికకాయానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ళ గంగారావు12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ విజయ బాయ్ జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాప మురళీకృష్ణ మునిసిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు రాష్ట్ర రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్





మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా జనార్దన్ రావు వీరం శెట్టి సీతారాములు ఏడు నూతల రవికుమార్ మిట్టపల్లి శివ నాగభూషణం గుండ్లపల్లి శ్రీనివాసరావు మిట్టపల్లి రమణ పమ్మి అశోక్ దార్న రాజశేఖర్ మిట్టపల్లి శ్రీనివాసరావు ఉయ్యూరు నాగేశ్వరరావు సయ్యద్ అన్వర్ భూక్య అనిల్ కుమార్ మూడు ముంతల గంగరాజు పొదిలి హరినాథ్ పోలా శ్రీనివాసరావు మచ్చ రామారావు మరియు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కట్టాకృష్ణర్జునరావు వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ కొల్లా రాంబాబు మాదినేని లక్ష్మణరావు వాంకుడోత్ బిక్య నాగేశ్వరరావు రాము షేక్ రహీం రవి ఎడ్ల పృధ్వీరాజ్ తదితరులు ఘన నివాళులర్పించారు.

# కాంగ్రెస్ అంటేనే సంక్షేమం..సంక్షేమంటే కాంగ్రెస్ పార్టీ..

- అభివృద్ధి, సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుంది..
- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 తల్లాడ (అక్షరం న్యూస్)





సంక్షేమంటే కాంగ్రెస్..కాంగ్రెస్ అంటే సంక్షేమం అని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తల్లాడ పట్టణ కేంద్రంలో శనివారం ఎండిఓ కార్యాలయంలో తల్లాడ తాసిల్దార్ టి కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా తల్లాడ మండలానికి చెందిన 81 మంది అనారోగ్య లబ్ధిదారులకు మొత్తం రూ.2051500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మరియు 48 కళ్యాణ్ లక్ష్మి మరియు షాదీ ముబారక్ 4,805,568 రూ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ పేద ప్రజలకు అనారోగ్యానికి గురైతే వారికి మంచి వైద్యం చేసుకునేందుకు వీలుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే అనతి కాలంలోనే అత్యధిక కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిధులు మంజూరు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి,ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, ఆర్ ఐ ఖాజా మోహినిద్దీన్,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, వైరా మార్కెట్ మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, కల కుడిమ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు,గోవింద శీను, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, రాయల రాము, అడపా అనిల్ చౌదరి, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్, మారెళ్ళ మల్లికార్జునరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి,సర్పంచులు కటిక కిరణ్ కుమార్, తాళ్ల సుధారాణి వెంకటేశ్వర్లు, పాశం హైమావతి వెంకటేశ్వర్లు,దుగ్గిదేవర నాగ నరసింహారావు, బోడ మౌనిక బాలకృష్ణ, భూక్యా కాళోజీ, తేలపుట్ట శ్రీదేవి,గుర్రం శ్రీను, దీవెల వెంకటేశ్వర్లు, ఎక్కిరాల శేషమ్మ,, ఎన్నిక కృష్ణవేణి నరసింహారావు, పొట్ర స్వప్న శరత్, యరమల రామ్మోహన్ రెడ్డి, అంజనపురం మాజీ సర్పంచి కొమ్మినేని ప్రభాకర్, భూక్యా అంజయ్య,ఉపసర్పంచ్ గుజ్జలపూడి చింటూ,రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్ మరియు ఉపసర్పంచులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ రైతు వేదిక నందు శనివారం 3వ విడత వార్డు సభ్యుల శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణా కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికైన వార్డు సభ్యులకు విలువైన సూచనలు, సలహాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో



వార్డు సభ్యుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ చట్టం, విధులు, బాధ్యతలు, గ్రామసభల నిర్వహణ, నిధుల వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీధర్ రాజు అధ్యక్షత వహించారు. కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ చౌదరి , వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ మండల పంచాయతీ అధికారి సురేష్ బాబు , మాస్టర్ ట్రైనర్ పరశు రాములు , మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్, మండలంలోని సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా వార్డు సభ్యులకు పంచాయతీ పాలన, 73వ రాజ్యాంగ సవరణ, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి), పారిశుద్ధ్య నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మాస్టర్ ట్రైనర్ పరశు రాములు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయిని సర్పంచులు అధికారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వార్డు సభ్యులు షీల్డ్ ను సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత..

- నాణ్యమైన విత్తనాల సరఫరాపై
- తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ దృష్టి..
- జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో
- వరి సాగు లక్ష్యం -- 30 వేల క్వింటాళ్ల
- విత్తనాల సరఫరా ప్రణాళిక, వరితో పాటు పెసర, మినుము మరియు కంది విత్తనాల సరఫరా...
- అన్ని రకాల విత్తనాల పంపిణీలో సహకార సంఘాలు చురుకుదనం అవసరం..
- ఖమ్మంలో డీలర్లు, సహకార
- సంఘాలతో సమీక్షలో చైర్మన్ అన్వేష్ రెడ్డి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18( అక్షరం న్యూస్)

రాబోయే వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విత్తన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతుల నుంచే విత్తనోత్పత్తి చేపట్టి, ఆధునిక ప్రయోగశాలల్లో నాణ్యత పరీక్షలు పూర్తి చేసిన తర్వాతే ధృవీకరిత విత్తనాలుగా మార్కెట్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా నకిలీ విత్తనాల సమస్య తగ్గి, రైతులకు మెరుగైన దిగుబడులు లభిస్తాయని అన్నారు. వానకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో వరి సాగుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 వంటి సన్న రకాలతో పాటు కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 వంటి దొడ్డు రకాల విత్తనాలు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన, ధృవీకరించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరి తో పాటు జిల్లాలో సాగు చేసే పెసర, మినుము మరియు కంది పంటల విత్తనాలను కూడా సమృద్ధిగా సరఫరా చేస్తామని తెలియజేశారు. సహకార సంఘాల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం పచ్చిరొట్ట విత్తనాల విక్రయంపైనే అధికంగా దృష్టి పెట్టి, ఇతర పంటల విత్తనాల పంపిణీలో వెనుకబడి ఉన్నారని చెప్పారు. అన్ని రకాల విత్తనాలు రైతులకు సులభంగా అందేలా సేవాభావంతో పాటు వాణిజ్య దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు అనుగుణంగా కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ వానకాలం సీజన్ కి కావలసిన పచ్చిరొట్ట విత్తనాలను (జీలుగ, జనుము, పిల్లిపెసర) సకాలంలో కావలసినంత పరిమాణం లో సరఫరా చేస్తామని తెలియజేశారు. అలాగే త్వరలో అమలులోకి రానున్న నూతన విత్తన చట్టం రైతులతో పాటు నిజాయితీ గల డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని పేర్కొన్నారు. కల్తీ విత్తనాల నియంత్రణ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చట్టం లక్ష్యమని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.






### మంగాపురం రామాలయం లో జిల్లా భట్రాజు సంఘం

## అధ్యక్షుడు తోక చిచ్చు పుల్లంరాజు దంపతులు ప్రత్యేక పూజలు..

- నూతనంగా ఎన్నికైన బాట్రాజు సంఘం
- జిల్లా అధ్యక్షుడు పు ల్లంరాజు దంపతులని ఘనంగా సన్మానించినా..
- మంగాపురం గ్రామ సర్పంచ్
- నాగ నరసింహారావు, గ్రామస్థులు
- సీతా రామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తొక చిచ్చు వెంకట పుల్లంరాజు దంపతులు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 /తల్లాడ (అక్షరం న్యూస్)

భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు సంఘ అభివృద్ధిని కాంక్షిస్తూ తల్లాడ మండలము మంగాపురం గ్రామం లోని శనివారం రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల ఖమ్మం లో జరిగిన జిల్లా సంఘ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మంగాపురం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు భట్రాజు సంఘ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తోకచిచ్చు వెంకట పుల్లంరాజు దంపతులు ముందుగా స్వామివార్లకు పట్టు వస్త్రములు పూలదండలు సమర్పించారు. మంగాపురం గ్రామ పెద్దలు వీరికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా భట్రాజు సంఘ అధ్యక్షులు పుల్లంరాజు మాట్లాడుతూ గత మూడుతరాలుగా భట్రాజు కుటుంబాలకు మంగాపురం గ్రామం తో సంబంధాలు కలిగి ఉన్నామని వారి తాత , తండ్రి ఈ నేల పై పుట్టి ఈ నేల పై పెరిగారని తాను కూడా మంగాపురం గ్రామంలో చిన్న తనం లో ఆడుకున్నట్లు గుర్తు చేసుకున్నారు. దాదాపు 100 సంవత్సరాల క్రితం 4 భట్రాజు కుటుంబాలు ఉండేవని ఆనాలుగు కుటుంబాల సంతతి నేడు జిల్లా వ్యాప్తంగా దాదాపు వందలాది కుటుంబాలుగా విస్తరించాయని జిల్లా భట్రాజు జనాభాలో డెబ్బై ఐదు శాతం మంగాపురం వారసులే అని అన్నారు. దేవాలయ నిర్మాణం, అభివృద్ధి లో కూడా భట్రాజులు ప్రధాన పాత్రపోషించారని గుర్తుచేశారు. గ్రామంలో పుట్టి పెరిగిన భట్రాజు బంధువులు అందరూ ఉన్నత స్థానంలో ఉన్నారని అదేవిధంగా నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో భట్రాజు సంఘం ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం కల్పించాలని మంగాపురం సీతా రామచంద్ర స్వామి కోరారు. గ్రామ సర్పంచ్ నాగ నరసింహారావు, గ్రామ పెద్దలు జిల్లా బట్రాజు సంఘం జిల్లా అధ్యక్షుడు తోక చిచ్చు పుల్లం రాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రామాలయం కమిటీ గ్రామ సర్పంచ్ నాగ నరిసింహారావు, ఉపసర్పంచ్ చింటూ లు మరియు మంగాపురం గ్రామ పెద్దలు ప్రతిగడప రామకృష్ణం రాజు గారు స్థానికులు నూతన కార్యవర్గ జిల్లా అధ్యక్షులు డా. తోకచిచ్చు వెంకటపుల్లంరాజు, కార్యదర్శి సరికొండ రవికిరణ్ రాజు, కోశాధికారి తంగెళ్ల వినోభారాజు , సహాయ కార్యదర్శిలు దేనువు కొండల రాజు, దుపాటి రంగరాజు, మహిళా సంఘం అధ్యక్షురాలు అంపాజ్వాల ఆరుణా దేవి , యువజన సంఘం కార్యదర్శి కోలాహలం రామరాజు తదితరులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి కౌన్సిలింగ్..

- వైరా ఎస్సై పుష్పాల రామారావు
- వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి..
- ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవాలి ..
- వైరా ఎస్సై రామారావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 / వైరా (అక్షరం న్యూస్)

వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవాలని వైరా ఎస్సై రామారావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైరాలో 'అరైవ్ అలైవ్' వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ట్రాఫిక్ నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనదారుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీస్ శాఖ కౌన్సిలింగ్ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలతో పాటు ఈ కౌన్సిలింగ్ ద్వారా అవగాహన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

- కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్
- ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు



న్యూఢిల్లీ,ఏప్రిల్18 కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి అల్పాహార విందు

### హాజరైన సిఎం రేవంత్ సహా పలువురు నేతలు

న్యూఢిల్లీ,ఏప్రిల్18 తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.

## మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

### బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం

హైదరాబాద్,ఏప్రిల్18 తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

## రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

- నటుడి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం
- మండిపడ్డ జనసేన నేత నాగబాబు

అమరావతి,ఏప్రిల్18: ఇటీవల కేరళ సాహిత్యోత్స వంలో ప్రకాశ్ రాజ్ రామాయణం గురించి చేసిన వ్యాఖ్యలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. రాముడు ఉత్తరాది కూలీ అని, దక్షిణాదికి వలస వచ్చాడని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో ఆయనపై రామభక్తులు కేసులు వేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి సైతం ప్రకాశ్ రాజ్‌పై పరువునష్టం దావా వేసి, లీగల్ నోటీసులు పంపారు. ఆయన సహ నటీనటులు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. మరికొందరైతే ప్రకాశ్‌రాజ్ నటిస్తున్న సినిమాలను బాయ్‌కాట్ చేయాలని పిలుపు నిస్తున్నారు. ప్రకాశ్ రాజ్‌ను సినిమాల నుండి తొలగించాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, జనసేన శాసనమండలి సభ్యులు నాగబాబు సైతం ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఆయన తన మనసులోని భావాలను వ్యక్తం చేశారు. 'శ్రీరాముడు కేవలం హిందువుల దేవుడు మాత్రమే కాదు. ఆయన ధర్మానికి ప్రతీక. ఆయనను అవమానించడం లేదా తగ్గించాలని చూడటం ధైర్యం కాదు... అహంకారం! మానసిక అంధత్వం వల్ల జరిగే పొరపాటు అది' అని అన్నారు.రాముడిని ఎగతాళి చేసేవారు తమని తాము నష్టపర్చుకుంటున్నారని, అజేయమైన ధర్మాన్ని కాపాడే శక్తులు నిరంతరం పని చేస్తుంటాయని నాగబాబు అభిప్రాయ పడ్డారు. చరిత్రలో న్యాయానికి వ్యతిరేకంగా నిలిచినవారు పతనమయ్యారని, అదే విధంగా రాముడిపై విషం చిమ్మే వారి భవిష్యత్తు కూడా అదే అవుతుందని నాగబాబు అన్నారు. 'రాముడి పేరే ఓ కవచమని, ఆయన కథ ఖడ్గమని, ఆయన ఉనికి నాగరికతకు అచంచలమైన కోట' అని నాగబాబు ఆ పోస్ట్‌లో పేర్కొంటూ, ఇన్ డైరెక్ట్‌గా ప్రకాశ్ రాజుకు స్టాం÷–రగ్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి నాగబాబు మరో ట్వీట్‌ను పోస్ట్ చేశారు. 'ప్రకాశ్ రాజ్‌గారూ మీరు... నాస్తికుడినని చెప్పారు. అయితే మీ తల్లి అంత్యక్రియలను ఆవిడ విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకుని క్రైస్తవ పద్ధతిలో మీరు నిర్వహించారు. అది కొడుకుగా మీ బాధ్యత అని మేం గౌరవించాం. అదే భావనతో మీరు కోట్లాదిమంది నమ్మకాన్ని గౌరవించాలి. నాస్తికత్వం అంటే దేవుళ్ళను లేదా విశ్వాసాలను ఎగతాళి చేయడం కాదు. అది ఒక తార్కిక ఆలోచనా విధానం. హిందూమతం మాత్రమే నాస్తికత్వాన్ని కూడా ఓ తాత్విక ఆలోచనగా అంగీకరిస్తుంది. అలాంటి సంప్రదాయాన్ని నిర్లక్ష్యం చేయడం తార్కికత కాదు... అగౌరవపర్చడం. ఇతర దేశాల్లో అయితే ఇలాంటి మాటలు చెప్పినందుకు మీరు తీవ్రమైన ఇబ్బందులకు లోనయ్యేవారు. నేను మీ గురించి చేస్తున్న చివరి వ్యాఖ్య ఇదే. ఇక మీదట మీదో వాదించను' అని నాగబాబు తెలిపారు. మరి దీనిపై ప్రకాశ్ రాజ్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

## రాముడిపై అనుచిత వ్యాఖ్యలు

అమరావతి,ఏప్రిల్18 సినీ నటుడు ప్రకాష్ రాజ్.. శ్రీరాముడిపై చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై విశ్వ హిందూ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. హిందూ సమాజానికి ప్రకాష్ రాజ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. క్షమాపణలు చెప్పకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. అమరావతిలో మీడియాతో మాట్లాడిన విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్, సినీ నటుడు ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రకాష్ రాజ్ తన వ్యాఖ్యలతో హిందువుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు.. ప్రకాష్ రాజ్ జాతీయతకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, దేశ భావజాలాన్ని అవమానించే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు సత్యరవకుమార్.. ఆయన ప్రవర్తన హిందూ సమాజాన్ని కించపరిచేలా ఉందని అన్నారు. శ్రీరాముడిని అవమానించినందుకు హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని వీహెచ్‌పీ స్పష్టం చేసింది. లేనిపక్షంలో ఃజీతీసజీనిణ ఆజీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. ప్రకాష్ రాజ్‌పై హిందూ సమాజం మొత్తం కలిసి క్రిమినల్ కేసులు వేస్తామని, ఆయన సినిమాలను బహిష్కరించాలని కూడా పిలుపునిచ్చారు.

# ఏళ్ల తరబడి నిర్మాణ దశలో ఉన్న రుక్కితండ గ్రామపంచాయతీ భవనం..

- పంచాయతీరాజ్ ఏఈ, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి ..
- సర్పంచ్ రమాదేవి, మల్లి బాబు యాదవ్
- నిర్మాణ కార్యక్రమం చేపట్టాలని
- ఎండిఓ కార్యాలయం వద్ద గ్రామ ప్రజల ఆందోళన..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18/ వైరా ( అక్షరం న్యూస్)

పంచాయతీరాజ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం బేస్ మెంట్ స్థాయిలో ఉన్నప్పటికీ బిల్లులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై అధికారులపై చర్యలు తీసుకోవాలని రుక్కి తండ గ్రామ ప్రజలు శనివారం నాడు కామేపల్లిఎండిఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎండిఓ వెంటనే స్పందించి కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ సర్పంచ్ రమాదేవి, మండల అధికారుల సమక్షంలో నాటి పంచాయతీరాజ్ ఏఈ కి ఫోన్ చేసి గ్రామపంచాయతీ కార్యాలయం యొక్క పూర్తి వివరాలను, బిల్లుల మంజూరికి సంబంధించిన పత్రాలు గురించి అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని సమాచారం. ఈ విషయంలో అధికారులు వెంటనే



జోక్యం చేసుకొని ఏళ్ల తరబడి బేస్ మెంట్ లెవల్ లో ఉన్న భవనాన్ని వెంటనే నిర్మాణం చేయాలని రుక్కి తండా సర్పంచ్ గుగులోతు రమాదేవి, మల్లి బాబు యాదవ్ అధికారులను కోరారు. గ్రామపంచాయతీ భవనం లేక స్థానిక పాఠశాల భవనంలో సమావేశాలు చేసుకోవడం జరుగుతుందని, నిర్మాణం చేద్దామనుకుంటే స్థలదాత అడ్డం తిరుగుతూ, నాకు ఆరోజు భూమి పరిహారం కింద ఇస్తానని చెప్పి, ఏమి ఇవ్వలేదని, ఎలాంటి అగ్రిమెంటు చేయించుకోలేదని, ఆ స్థలంలో నేను ఇల్లు కట్టుకుంటానని చెబుతున్నాడని, స్థలదాత అగ్రిమెంట్ లేకుండా గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, పంచాయతీ భవన నిర్మాణం ఎలా చేపట్టారని, బిల్లులు ఎలా మంజూరు చేశారని రుక్కితండా గ్రామ ప్రజలు ఎండిఓ ను నిలదీయడం జరిగింది. గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు తండాలను గ్రామ పంచాయతీలుగా






ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గ్రామపంచాయతీభవన నిర్మాణముల కొరకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. కానీ అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై పనులు నిర్లక్ష్యం చేశారని



ఉన్నతాధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, గుగులోత్ కిషన్ కురసం రామ్మూర్తి, బానోత్ అశోక్ జాటోత్ సాయికుమార్, ఉబ్బని బాబు బానోతు దాన్యా నాయక్, లాకావత్ రాములు, కురసం రవి, ముత్తబోయిన సత్యనారాయణ చిన్నబోయిన కృష్ణ, చిన్నబోయిన కుమార్, ఎజ్జు సతీష్, బొమ్మగాని సుఖేందర్, కోట రాజా గుంట్ల వెంకటేష్, కొంకట్ల భద్రయ్య, గుగులోత్ రవి మేకల మల్లికార్జునరావు లాకావత్ నెహ్రూ, లాకావత్ నరేష్ బానోత్ దేవ్ సింగ్, మాలోత్ వీరన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

### వైరా బస్టాండ్ లోచలివేంద్రాన్ని ప్రారంభించిన...

# వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ

- వైస్ చైర్మన్ కట్ల సంతోష్
- మోక్షిత నిధి ఫౌండేషన్ సేవలు అమోఘం ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 /వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మోక్షిత నిధి ఫౌండేషన్ నిర్వాహకుడు శ్రీ రామోజీ ఉప్పలాచారి వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ చలివేంద్రాన్ని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్





ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా



చంద్రకళ మాట్లాడుతూ మోక్షిత నిధి ఫౌండేషన్ ద్వారా ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఆవరణలో త్రాగునీటి కోసం మినరల్ వాటర్ ఏర్పాటు తో చలివేంద్రాం ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామని అన్నారు .అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తూ ప్రజల దహార్తిని తీర్చేందుకు కృషి చేయడం అభినందనమని అన్నారు. గతంలో కూడా మోక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్వేర్ సొల్యూషన్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం నూతన టెక్నాలజీ విధానంలో ట్రైనింగ్ ఇచ్చి వందలాది మందిని సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేసేందుకు ప్రోత్సహించిన మోక్షిత పౌండేషన్ నిర్వాహకుడు ఉప్పలచారిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ నిధి పౌండేషన్ ద్వారా ఎండలు విపరీతంగా ఉన్న సమయంలో ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఉప్పల చారి ప్రజల



గురించి ముందస్తుగా మంచి ఆలోచనతో చలివేంద్రం ఏర్పాటు చేశారు అని తెలిపారు. అనంతరం ఉప్పల చారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్మెంట్ చేయించి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు వారిని ప్రోత్సహించేందుకు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. పెద్దలు సహకారంతో సూచనలతో ఈ ట్రైనింగ్ సెంటర్ ను నడుపుతున్నాం, అదేవిధంగా సేవా కార్యక్రమాలు చేసేందుకు కూడా ముందుకు వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ ఎం బాలబోయిన వెంకటేశ్వరరావు, రాచకొండ సాయికుమార్, ఉయ్యూరు రామకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు, గరిడేపల్లి కిషోర్, భానోత్ రవిచంద్ర, చింతపల్లి భాస్కరరావు, నల్లపాటి నరసింహారావు, గుగులోత్ నరసింహారావు, గోంగూర రామారావు, శీలం నరసింహారావు, ఉదారపు పూర్ణచంద్రరావు, తోటకూరి సాయి ప్రసన్న, మనుబోలు స్వప్న, వడ్లకుంట సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్..

- ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న మానవతా వైద్యుడు
- "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం
- భాగంగా కలెక్టర్ అనుదీప్ మార్గదర్శం మాకు ఆదర్శం డాక్టర్ రాజశేఖర్ గౌడ్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)
నరసింహ స్వామి దేవాలయం సమీపంలోఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు



మార్గంలో వెళ్తున్న డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి, పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గారు ఆలస్యం చేయకుండా తన



సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే తగిన మరియు మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం మరియు సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా నిన్న గౌరవనీయ జిల్లా కలెక్టర్ అనుదీప్ గారు ఇచ్చిన విలువైన సూచనలు మరియు మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు.

## రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు రాయల రాము..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 /తల్లాడ (అక్షరం న్యూస్)
గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిపిఐ మండల కార్యదర్శి ఓర్స్ రమేష్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందటం బాధాకరమని, అధైర్య పడోద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, ప్రముఖ న్యాయవాది గుర్రాల బ్రహ్మారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మద్ది రామయ్య, బయ్యవరపు శ్రీనివాస్, శ్రీకాంత్, రామకృష్ణ, దాచేపల్లి వెంకన్న తదితరులు ఉన్నారు.



### తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను

## తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు..

- ఉద్యమకారులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు ,

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ఉద్యమకారులతో



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హైదరాబాద్ సెక్రెటరీ భవనం ముట్టడి లో భాగంగా ఖమ్మం నుండి ఉద్యమకారులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు . తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లో అమలు చేయాలని గౌరవ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది ఈ నెల 23వ తారీకు రెండు నెలల గడువు ముగుస్తున్నది ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులను అరెస్టు చేయడని తీవ్రంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు ఖండించారు . తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు . అరెస్టు చేసి వివిధ స్టేషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తెలంగాణ ఉద్యమకారుల కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి , తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు ఇవ్వాలి , ఉద్యమకారులకు ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు నివాసయోగ్యమైన 250 గజాల స్థలం మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి ,



ప్రభుత్వము చట్టబద్ధత కలిగిన కమిటీని ఏర్పాటు చేయాలి , హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల కు తెలంగాణ భవన్ నిర్మాణం కొరకు రెండెకరాల భూమి మరియు 50 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బచ్చల పద్మాచారి , పగడాల నరేందర్ , లింగానబోయిన సతీష్ , బత్తిన మధు గౌడ్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , కొండ్రు రజనీకాంత్ , అజ్మీరావీరన్న , బానోతు రాంబాబు , గొట్టిపర్తి శ్రీనివాస్ , మోత్కురి వెంకటాచారి , అశోక్ సింగ్ , గాజుల రవి , ఎస్ కే యాకూబ్ , గాలి రాము , ఇనుప శీను , కొట్టె ఉపేందర్ , ఇనుప సుందర్రావు , పసుపులేటి శ్రీనివాస్ , రాజు , బాబురావు తదితరులు పాల్గొన్నారు .

## 20 నుంచి రాష్ట్రవ్యాప్తంగా "సంక్షేమ వారం" నిర్వహణ...

- సీఎస్ రామకృష్ణారావు
- సంక్షేమ విద్యా సంస్థల్లో సేవల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి..
- విద్యార్థుల అభివృద్ధికి వారంతా ప్రత్యేక కార్యక్రమాలు..
- హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల బలోపేతం..
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణ లో భాగంగా చేపట్టనున్న వెల్ఫేర్ వీక్ అమలు పై జిల్లాల కలెక్టర్లులతో సమీక్షించిన సీఎస్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)
తెలంగాణ సీఎస్ కె. రామకృష్ణారావు హైదరాబాద్





సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమం అమలును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా "సంక్షేమ వారం" పాటించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క, ఖమ్మం జిల్లా నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. సంస్థాగత యంత్రాంగాలను బలోపేతం చేయడం, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సేవల పంపిణీని మెరుగుపరచడం, విద్యార్థుల భాగస్వామ్యం, సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ సంక్షేమ వారం లక్ష్యాలు. నిర్ణీత కార్యక్రమాలన్నింటిలో పకడ్బందీ ప్రణాళిక, చురుకైన పర్యవేక్షణ, విస్తృత భాగస్వామ్యం ఉండేలా చూడాలని సీఎస్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనతరం లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూలి ఏప్రిల్ 20 న అన్ని సంక్షేమ విద్యా సంస్థలలో సమగ్ర వంటగది మరియు పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని పరిశుభ్రత ప్రమాణాలను నిర్ధారించడానికి అధికారులు సౌకర్యాలను సందర్శించి తనిఖీ చేయాలన్నారు.అ సంక్షేమ విద్యా సంస్థల్లో సేవల మెరుగుదలకు ఏప్రిల్ 21న సృజనాత్మకత మరియు మేధో వికాసాన్ని ప్రోత్సహించడానికి, సంక్షేమ విద్యార్థుల కోసం క్విజ్, చర్చ మరియు డ్రాయింగ్ వంటి పోటీలతో కూడిన ప్రతిభా ఉత్సవాన్ని నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 22 న హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చిన్నపాటి మరమ్మతులపై దృష్టి పెట్టాలి. అధికారులు అంచనాలను సిద్ధం చేసి, అవసరమైన అనుమతులు పొంది, వేసవి సెలవుల్లో పనుల అమలుకు షెడ్యూల్ రూపొందించాలన్నారుఏప్రిల్ 23న విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు (పిటిఎంలు) నిర్వహించి, వాటిలో ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించాలని తెలిపారు.ఏప్రిల్ 24న ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలియజేస్తూ, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని వివరించారు. ఏప్రిల్ 25న విద్యార్థుల కోసం క్రీడలు, ఆటలు, కళలు, చేతిపనులు, సంగీతం, డిజిటల్ అక్షరాస్యత, వ్యక్తిత్వ వికాసం వంటి కార్యకలాపాలను చేర్చి వేసవి శిబిరాలను నిర్వహించాలని తెలిపారు.ఏప్రిల్ 26న రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో "బడీ బాటా" కార్యక్రమాన్ని నిర్వహించాలని వివరించారు.ప్రతి కార్యాచరణ అమలును నిశితంగా పర్యవేక్షించాలని, సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూసుకోవాలని, రోజువారీ నివేదికలను సమర్పించి, చివరకు ప్రభుత్వానికి ఒక సమగ్ర ఏకీకృత నివేదికను అందించాలని అధికారులకు కలెక్టర్లకు సూచించారు.ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, పారదర్శకతను పెంచేందుకు అన్ని కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను చురుకుగా భాగస్వాములను చేయాలని, ప్రభుత్వ ప్రధాన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను వివరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీరాం సంక్షేమశాఖ అధికారులు జ్యోతి, నవీన్ బాబు, విజయలక్ష్మి, హౌసింగ్ శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండి సరిగ్గా పనిచేయాలంటే..

- **ఈ ఆహారాలను రోజు తీసుకోవాలి..**

ఫైబర్ శరీరానికి చాలా అవసరం. జీర్ణవ్యవస్థకు ఫైబర్ ఒక రాజు వంటిది అని చెప్పవచ్చు. కానీ అన్ని ఫైబర్‌లు ఒకేలా ఉండవు. ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరంతో పాటు అజీర్తి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనుక కడుపుకు ఇబ్బంది లేకుండా, కడుపు ఉబ్బరం రాకుండా, శరీరానికి స్థిరమైన శక్తిని ఇచ్చే అధిక ఫైబర్ ఉన్న స్నాక్స్ తీసుకోవడం మంచిది అని వైద్యులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు చాలా మందిలో సాధారణంగా కనిపిస్తాయి. అలాంటి వారు ఈ స్నాక్స్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అమెరికన్ డైటరీ గైడ్‌లైన్స్ ప్రకారం, రెండు సంవత్సరాల పైబడిన వ్యక్తులు రోజుకు తీసుకునే ప్రతి 1,000 కేలరీలకు సుమారు 14 గ్రాముల ఫైబర్ తీసుకోవాలి. 12 నెలల నుంచి 23 నెలల మధ్య ఉన్న పిల్లలకు రోజుకు 19 గ్రాముల ఫైబర్ ఇవ్వాలి. ఫైబర్ ఆరోగ్యానికి చాలా అవసరం అయినప్పటికీ, అధిక ఫైబర్ ఉన్న ప్రతి ఆహారం సులభంగా జీర్ణం అవ్వాలని లేదు. కనుక తరచూ కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడే వారు జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే విత్తనాలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు, పండ్లు తీసుకోవడం మంచిది. ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గించి జీర్ణ వ్యవస్థకు మేలు చేసే కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### విత్తనాలు, గింజలు..

గుమ్మడికాయ గింజలు, సబ్జా గింజలు, పొడి చేసిన అవిసె గింజలు, చియా గింజలు వంటి వాటిలో ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే కొన్ని రకాల గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ సులభంగా జీర్ణమవుతాయి. వాల్‌నట్స్, డ్రై రోస్టెడ్ పల్లీలు, మఖానా వంటివి సులభంగా జీర్ణమవ్వడంతో పాటు వీటిలో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే బటర్, నెయ్యి వంటివి వేయకుండా ఎయిర్ పాప్ చేసిన పాప్ కార్న్ వంటి స్నాక్స్ కూడా తీసుకోవచ్చు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు సులభంగా జీర్ణమవుతాయి. అదే విధంగా స్ప్రౌటెడ్ బ్రెడ్, సవర్డో బ్రెడ్, స్టీల్-కట్ ఓట్స్ వంటి సంపూర్ణ ధాన్యాలతో చేసిన ఆహారాలు కూడా జీర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉండడంతో పాటు శరీరానికి ఎక్కువసేపు శక్తిని అందిస్తాయి. టెంపెహ్, ఫర్మ్ లేదా ఎక్స్‌ట్రా-ఫర్మ్ టోఫు వంటి మొక్క ఆధారిత ప్రోటీన్ ఆహారాలు సంతృప్తికరమైనవి. ఇవి తక్కువ ఉబ్బరాన్ని కలిగిస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే డైట్‌తో కలిపి తింటే కడుపుకు తేలికగా ఉంటుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609